


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

### ప్రొద్దుగుంకు వేళ

**మూల వాక్యము:**

**మత్తయి 27:19** అతడు న్యాయపీఠము మీద కూర్చుండియున్నప్పుడు అతని భార్య– నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను.

**ముందు మాట:**

**ప్రొద్దుగుంకు వేళ అనగా సాయంత్రపు వేళ, సూర్యుడు దిగి పోయి చీకటి వచ్చే వేళ. అందరు త్వరపడి పని పాటలు ముగించి ఇల్లు చేర త్వరపడే వేళ.**

**ఈ వేళలో జరిగే అనేక విషయాలు పరిశుద్ధ గ్రంథంలో ప్రాముఖ్యమైన సత్యాలు మనకు నేర్పిస్తున్నాయి.**

**1. ప్రొద్దుగుంకు వేళ – కల వచ్చు వేళ: పిలాతు భార్యకు వచ్చిన కల:**

**మత్తయి 27:19** అతడు న్యాయపీఠము మీద కూర్చుండియున్నప్పుడు అతని భార్య నీవు ఆ నీతిమంతుని జోలికి పోవద్దు; ఈ ప్రొద్దు ఆయనను గూర్చి నేను కలలో మిక్కిలి బాధపడితినని అతని యొద్దకు వర్తమానము పంపెను.

**2. ప్రొద్దుగుంకు వేళ – నిద్రపట్టు వేళ: అబ్రాహాముకు ప్రొద్దుగుంకబోయినప్పుడు వచ్చిన నిద్ర:**

**ఆది 15:12** ప్రొద్దుగుంక బోయినప్పుడు అబ్రామునకు గాఢనిద్ర పట్టెను, భయంకరమైన కటిక చీకటి అతని కమ్మగా

**ఆది 28:11** ఒక చోట చేరి ప్రొద్దుగుంకినందున అక్కడ ఆ రాత్రి నిలిచిపోయి, ఆ చోటి రాళ్లలో ఒకటి తీసికొని తనకు తలగడగా చేసికొని, అక్కడ పండుకొనెను.

**3. ప్రొద్దుగుంకు వేళ – దర్శన వేళ: అబ్రాహాముకు ప్రొద్దుగుంకేటప్పుడు వచ్చిన దర్శనము:**

**ఆది 15:17** మరియు ప్రొద్దుగుంకి కటిక చీకటి పడినప్పుడు రాజుచున్న పొయ్యియు అగ్ని జ్వాలయును కనబడి ఆ ఖండముల మధ్య నడిచిపోయెను.

**4. ప్రొద్దుగుంకు వేళ – శోధన వేళ: దావీదుకు ప్రొద్దుగుంక వేళ వచ్చిన శోధన:**

**2 సమూ 11:2** ఒకానొక దినమున ప్రొద్దుగుంకు వేళ దావీదు పడక మీద నుండి లేచి రాజనగరి మిద్దె మీద నడుచుచు పై నుండి చూచుచుండగా స్నానము చేయు ఒక స్త్రీ కనబడెను.

**5.ప్రొద్దుగ్రుంకు వేళ – మరణపు వేళ: ఇశ్రాయేలు రాజు ప్రొద్దుగుంకు వేళ చనిపోయేను:**

**2 దిన 18:34** ఆ దినమున యుద్ధము ప్రబలమాయెను; అయినను ఇశ్రాయేలు రాజు అస్తమయము వరకు సిరియనులకెదురుగా తన రథము నందు నిలిచెను, ప్రొద్దుగుంకు వేళ అతడు చనిపోయెను.

**6. ప్రొద్దుగుంకు వేళ – శ్రమ వచ్చు వేళ:**

**యిర్మీయా 6:4** ఆమెతో యుద్ధమునకు సిద్ధపరచుకొనుడి; లెండి, మధ్యాహ్నమందు బయలుదేరుదము. అయ్యో, మనకు శ్రమ ప్రొద్దుగుంకుచున్నది, సాయంకాలపు ఛాయలు పొడుగవుచున్నవి.

**7. ప్రొద్దుగుంకు –అవసరమైన వేళ: ప్రొద్దుగుంకు వేళ వచ్చినప్పుడు అవసరమైన తోడు:**

**లూకా 24:29** వారు– సాయంకాలము కావచ్చినది, ప్రొద్దుగుంకినది, మాతో కూడ ఉండుమని చెప్పి, ఆయనను బలవంతము చేసిరి. గనుక ఆయన వారితో కూడ ఉండుటకు లోపలికి వెళ్లెను.

**హెచ్చరిక:**

**న్యాయ 19:9** ప్రొద్దుగ్రుంకుటకు సమీపమాయెను.

ప్రభువు రాకడకు సమయము ఆసన్నమాయెను గనుక సిద్ధపడుదాం...

**ముగింపు:**

కాబట్టి మన దైనందిన జీవితములో ప్రతి ప్రొద్దున చేయు కార్యములన్నియు వెలుగు సంబంధమైనవిగా ఉండాలని, ఆ దేవాది దేవునిప్రార్థిస్తూ యేసుక్రీస్తు వారి కృపాసమాధానములు మీకు తోడైయుండును గాక..